యువజన సంగీత పోటీలను ప్రారంభిస్తున్న గాయని రమాదేవి

కళ లకు కాణాచి ఓరుగల్లు

సీనియర్ గాయకురాలు పలివేల రమాదేవి

పోచమ్మమైదాన్, డిసెంబర్ 17: కళలకు కాణాచి అయిన ఓరుగల్లులో కళాకారులకు కొదువ లేదని సీనియర్ గాయకురాలు పలివేల రమాదేవి అన్నారు. సద్గురు శివానందమూర్తి 95వ జయంతిని ములుగురోడ్డులోని సప్తధామంలో అశేష భక్తజనం మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి యువజన సంగీత పోటీలను ఆమె ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్‌తోపాటు విజయవాడ నుంచి వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ కళాకారులకు ప్రత్యేక పోటీలు నిర్వహించి, వారిలో ఉత్సాహం నింపారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ ఓరుగల్లులోని కళాకారులు అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకురావడం సంతోషదాకమన్నారు. అలాగే, ఏటా గురుదేవులు శివానందమూర్తి జయంతి వేడుకలతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాకారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సంగీత పోటీలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. శివానంద కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపీచంద్, పలువురు ట్రస్టీలు, సభ్యులు, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ కోసం 21న చలో ఢిల్లీ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 17 : ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 21న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ కాశీబుగ్గ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో ఢిల్లీ-మాదిగల లొల్లి కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను మోసం చేసిందన్నారు. వరంగల్ జిల్లా దళితరత్న అధ్యక్షుడు నమిండ్ల చిన్న స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నర్సంపేట నియోజవర్గం ఇన్‌చార్జి దళితరత్న వడ్డూరి కుమారస్వామి, 13వ డివిజన్ అధ్యక్షుడు దయాకర్ మాదిగ, జన్ను రాజేశ్ మాదిగ, ఖిలా వరంగల్ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి మాదిగ, మేకల కరుణాకర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 17: హనుమకొండలోని అరవింద సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని సీకేఎం కళాశాల గ్రౌండ్‌లో ఆదివారం పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్, హెచ్‌బీఎఐసీ, టీఎస్ హెచ్, సీబీపీ పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేసి, మందులను పంపిణీ చేశారు. డాక్టర్ దీపికా తైదల, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సన్మానించిన అర్చకులు

నర్సంపేట రూరల్, డిసెంబర్17 : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పలువురు ప్రధాన అర్చకుడు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ద్వారకపేట శ్రీవేణుగోపాల-వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులుతో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ గంధం నరేందర్, కమిటీ సభ్యులు నరేందర్‌రెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు, అర్చకులు ఆదివారం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రుద్రగూడెంలో ఇంటికి నిప్పంటించిన దుండగులు ..

నల్లబెల్లి, డిసెంబర్ 17 : గుర్తు తెలియని దుండగులు ఓ వ్యక్తికి చెందిన ఇంటికి నిప్పంటించిన సంఘటన ఆదివారం రాత్రి నల్లబెల్లి మండలంలో జరిగింది. మండలంలోని స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. రుద్రగూడెం గ్రామానికి చెందిన శీలం బాలమల్లు పొద్దంతా కూలినాలి చేసి అలసిపోయి తన ఇంట్లో నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు బాలమల్లు ఇంటికి నిప్పు పెట్టారు. ఇల్లు కాలుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు బాలమల్లును ప్రాణాపాయస్థితి నుంచి కాపాడారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

మంత్రి కొండా సురేఖ ను కలిసిన నాయకులు

గీసుగొండ, డిసెంబర్ 17: రాష్ట్ర పర్యటక , పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను గీసుగొండ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాధ పూర్వకంగా కలుసుకొని గజామాలతో సన్మనించారు. నాయకులు భిక్షపతి, శివ పాల్గొన్నారు.

నర్సంపేట: మంత్రి కొండా సురేఖను నర్సంపేట పట్టణానికి చెందిన రాష్ట్ర కనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాండెం శాంతికుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి గజ మాలతో సన్మానించారు. నర్సంపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాని కోరారు.

గ్రామాల్లో పంట కోత ప్రయోగాలు

లక్నేపల్లిలో పంటకోత ప్రయోగంలో పాల్గొన్న అధికారులు

నర్సంపేట రూరల్, డిసెంబర్17: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. మండలంలోని లక్నేపల్లి, బీసీ కాలనీ, రంగంపల్లి గ్రామాల్లో వేర్వేరుగా పంట కోత ప్రయోగాల్ని చేపట్టారు. హైదరాబాద్ అర్ధ గణాంక శాఖ సంచాలకుడు జీ దయానంద్ 2023-24 సంవత్సరం వానకాలం సీజన్‌లో పంట కోత ప్రయోగంలో భాగంగా లక్నేపల్లి గ్రామం ఉల్లేరావు రాజయ్య వరి పొలంలో క్షేత్రసాయి పరిశీలన నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా ఎకరానికి 24 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు గుర్తించారు. పంటల దిగుబడి, వినియోగం, పంట పండించడానికి అయిన ఖర్చుల వివరాలను ఈసందర్భంగా రైతుల నుంచి అధికారులు సేకరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అర్ధ గణాంక శాఖ సహాయ సంచాలకుడు వెంకటరమణ, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి జీ జీవరత్నం, ఉప గణాంక అధికారులు ప్రభాకర్, వెంకట్రావ్, మండల ప్రణాళిక గణాంక అధికారి లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు తదితరులున్నారు.

అలంకరణలో స్వామివారు

వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 17: వరంగల్ మట్టెవాడలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు తిరుప్పావై సేవాకాలం, 5.30 గంటలకు శ్రీ కృష్ణ అష్టోత్తరం అర్చన, 6 గంటలకు ఆరగింపు, మంగళ శాసనాలు జరిపారు. అలాగే స్వామివారితో పాటు గోదాదేవిని అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఘనంగా పెన్షనర్స్ డే

పోచమ్మమైదాన్, డిసెంబర్17: వరంగల్ లక్ష్మీపురంలోని పాత కూరగాయల మార్కెట్ కార్యాలయం వద్ద వరంగల్ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పెన్షనర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెన్సనర్లుదారులను సన్మానించారు. జిల్లా నాయకుడు గజ్జెల రాంకిషన్, అసోసియేషన్ అధ్యక్షుడు నాగపురి సారయ్య, ప్రధాన కార్యదర్శి జారతి సత్యనాధ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్‌దారులను సన్మానిస్తున్న నాయకులు

అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూలైన్‌లో నిల్చొన్న భక్తులు, పూజలు అందుకుంటున్న అమ్మవారు

గోదాదేవికి ప్రత్యేక పూజలు

గిర్మాజీపేట, డిసెంబర్ 17: ధనుర్మాసం సందర్భంగా మొదటిరోజు ఆదివారం బట్టలబజార్‌లోని వేంకటేశ్వరాలయంలోని గోదాదేవి (ఆండాళ్) అమ్మవారికి ఆలయ ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి సమక్షంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, తిరుప్పావై పారాయణం, అర్చన అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. భక్తులు అమ్మవారిని పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల రోజులు ఉత్సవాలు వేంకటేశ్వరస్వామి సేవాసమితి-1, భక్తుల సహకారంతో జరుగుతాయని తెలిపారు. ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, అర్చకులు శ్రీధరాచార్యులు, వంశీ, కృష్ణమాచారి, వెంకటేశాచారి, శేషాచారి, శ్రీనివాసాచారి, గందె గోవిందరాజులు, రవ్వ కృష్ణమూర్తి, అశోక్, లక్ష్మణ్, నందకిశోర్, మాధవి, అనిత, రాధిక, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఖిలావరంగల్ విద్యార్థులు

ఖిలావరంగల్, డిసెంబర్ 17: ఖిలావరంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో బీ అంజనీ, ఎస్ యశ్వంత్ అండర్ 17, అండర్ 14 విభాగంలో జీ శ్రీజ, ఏ విశాల్ ఉమ్మడి జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలలో గెలుపొందారు. ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్మల్ పట్టణంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు కే వెంకటయ్య తెలిపారు. కాగా, వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కనుల పండువలా అయ్యప్ప పడిపూజ

కరీమాబాద్, డిసెంబర్ 17: స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాములు చేసిన శరణు ఘోష మర్మోగింది. విశ్వరూప అయ్యప్ప పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉర్సులోని శివాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప పడిపూజను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప విగ్రహానికి స్వాములు అభిషేకం చేశారు. భక్తులు చేసిన చేసిన భజనలు, కీర్తనలతో ఆ ప్రాంత మంతా భక్తిపారవశ్యంతో పులకించింది.

ఎస్సార్ నగర్‌లో ..

పోచమ్మమైదాన్: వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌లో కేతిరి లావణ్య-రాజశేఖర్ గురుస్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేసి, అన్నదానం చేశారు. రాచర్ల రాజు అయ్యగారు సమక్షంలో జరిగిన పడిపూజలో కేతిరి సమ్మక్క, సంతోష్, పసులాది మల్లయ్య, మచ్చర్ల స్టాలిన్, ముడుసు నరసింహా, పున్నం ప్రభాకర్, గుములాపురం అంబాల సత్యం, సుభాష్, సుదర్శన్, ఏపీ శ్రీను, చీకటి రవి, వంగ చందు, హైమావతి, రాపర్తి సతీష్, పిట్టల సంజీవ, పద్మ, రాధిక, రాజేశ్వరీ, రజిత, వినాకర్, మధు, వినమాల, పలువురు అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ఖిలావరంగల్, డిసెంబర్ 17: ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం శివనగర్ తమ్మెర భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కార్పొరేటర్ శక్తులకు ప్రభుత్వ సంపదను అప్పగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి రహేలా, సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, పంజాల రమేశ్, షేక్‌భామియా, సంగి ఎలేందర్ పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు

కరీమాబాద్, డిసెంబర్ 17: నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపునివ్వొచ్చని తెలంగాణ నేత్ర, అవయవ శరీర దాతల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. వరంగల్ దుర్గేశ్వరాలయ వీధికి చెందిన గంప మోహన్(80) మరణించగా, ఆదివారం అతడి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని మల్లారెడ్డి అన్నారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న సభ్యులు